# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 99 గుంటూరు, శుక్రవారం 19- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349








**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం 13వ వార్డు నందు గంగూరు వెంకట్రావు గారు మోకాళ్ల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారిని పరామర్శించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గపట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు
ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు.
ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారు ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ...
ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు

## సమస్యాత్మక గ్రామాల లో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు.!!







**పెద్దవడుగూరు. క్రైమ్ కౌంటర్ డిసెంబర్ (18)రిపోర్టర్ సి. రాము:** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సమస్యత్మక గ్రామమైన చిన్నవడగూర్ గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు పెద్దవడుగూరు. పోలీసులు తెలియ జేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, ఇతర రాష్ట్రాల మద్యం, నాటు సారా,గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల ఇళ్లల్లోను గడ్డివాముల ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా పరిశీలించి విస్తృత చెకింగులు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. గ్రామం లో ఫుట్ పెట్రోలింగ్, గ్రామ సభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిద్దాం

**(క్రైమ్ కౌంటర్ న్యూస్)** ఎమ్మిగనూరు, డిసెంబరు 18మున్సిపల్ కార్మికుల కోసం ఉద్యమిద్దామని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్మికుల జిల్లా జనరల్ బాడీ సమావేం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను దోచిపెట్టేందేకు మోదీ ప్రభుత్వం కుటిల యత్నం చేస్తోందని ఆరోపించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సమావేశంలో నాయకులు ప్రతాప్, కిరణ్, ఉ



రుకుందు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా ప్రయాణం నిర్వహిస్తే కేసులు నమోదు,





సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడవ వద్దు, అతి వేగం ప్రమాద కరం, వాహన దారులకు... సిఐ సూచన.
వినుకొండ :- పట్టణంలో సిఐ ప్రభాకర్ తనిఖీలు నిర్వహించారు... గత కొద్ది రోజులుగా అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణంగా, ప్రమాదాల నివారణలో భాగంగా సిఐ ప్రభాకర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.
ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అతివేగం తో ప్రమాదాలకు గురి కావోద్దని సూచించారు.

## రెండో రోజు కలెక్టర్స్ సదస్సులో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత రెండో రోజు గురువారం జరిగిన 5 వ కలెక్టర్ల సదస్సులో పాల్గొన్నారు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, మరియు ఎస్పీ కృష్ణా రావు

## బీఆర్‌టీఎస్ రోడ్డు టీడీఆర్‌లపై విచారణ

**డిసెంబర్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సింహాచలం బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణలో భాగంగా పాతగోశాల నుంచి అడవివరం జంక్షన్ వరకూ స్థలాలు పోగొట్టుకున్నవారికి టీడీఆర్‌లు జారీ విషయంలో మరోసారి అధ్యయనం జరపాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ నిర్ణయించినట్టు తెలిసింది. బీఆర్‌టీఎస్ రోడ్డులో స్థలాలు పోగొట్టుకున్న 210 మందికి టీడీఆర్‌లు జారీచేసేందుకు వీలుగా వైసీపీ హయాంలో జాబితా తయారుచేశారు. అయితే రోడ్డు విస్తరణకు తీసుకున్న స్థలంపై సింహాచలం దేవస్థానానికి యాజమాన్య హక్కులు ఉన్నాయని, ఆక్రమణదారులుగా ఉన్న ప్రైవేటు వ్యక్తులకు టీడీఆర్‌లను ఎలా ఇస్తారంటూ కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అప్పటి కమిషనర్ సాయికాంత్‌వర్మ అబియెన్స్‌లో పెట్టారు. దీనిపై స్థలాలు పోగొట్టుకున్న వ్యక్తులు పలుమార్లు సీఎం చంద్రబాబునాయుడుకు వినతిపత్రాలు సమర్పించడం, స్థానిక ప్రజా ప్రతినిధుల కూడా ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో ఆక్రమణదారులుగా ఉన్న ప్రైవేటు వ్యక్తుల వద్ద నుంచి నోటరీ అఫిడవిట్, ఇతర ఆధారాలను తీసుకుని టీడీ ఆర్‌లను జారీచేయాలని ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. అయితే జాబితాలో ఉన్నవారిలో అత్యధికులు అనర్హులేనని, వారిలో కొందరికి అసలు ఆస్తిపన్ను కూడా లేదని, మరికొందరు అండగల్ అందజేసినవారు ఉన్నారని, పోయిన స్థలం కంటే ఎక్కువ స్థలం పోయినట్టు చూపించి అదనపు టీడీఆర్‌లను కొట్టేశార ంటూ ఆధారాలతో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఇటీవల జీవీఎంసీ కమిషనర్, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులు, మంత్రితోపాటు సీఎం చంద్రబాబునాయుడుకు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏసీబీ శాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు.

# హెల్మెట్ ఉపయోగం పై తాడిపత్రిలో బైకు అవగాహన ర్యాలీ.??




**తాడపత్రి, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 18 రిపోర్టర్ సి.రాము:**అంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు తాడిపత్రి పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాలలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ఉపయోగం పై బైకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్పీ రోహిత్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ర్యాలీల సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తలకు గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయారన్నారు. అందుకే హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన బైకు అవగాహన ర్యాలీ తాడిపత్రి రూరల్ యూపీఎస్ నుంచి ప్రారంభమై అశోక్ పిల్లర్ వరకు కొనసాగి, తిరిగి తాడిపత్రి, తాడపత్రి, రూరల్, సీఐ శివ గంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ భయానికి పరాభవానికి చేతకానితనానికి నిదర్శనం కోటి సంతకాల బూటకం

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** గవర్నర్ ను తప్పు దోవ పట్టించే కోటి సంతకాలపై సామాజిక తనిఖీలు నిర్వహించాలి వైసిపి హయాంలో ఒకే డిజైన్ ఒకే కాంట్రాక్టర్ మెడికల్ కళాశాలల్లో కుంభకోణంపై విచారణకు సిద్ధమా టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ గురువారం పెదకాకాని మండలం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ

30 ఏళ్లు తానే శాశ్వత ముఖ్యమంత్రి" అన్న అహంకారంతో జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లు పాలించారు. ఫలితం ఏమైంది? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి నెట్టబడింది. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై ఒక్కసారైనా గవర్నర్ గడప తొక్కని జగన్, అధికారం పోయిన తర్వాత మాత్రం కోటి సంతకాల కాగితాలతో తాడేపల్లిలో నాటకం ఆడటం రాజకీయ దౌర్భాగ్యానికి పరాకాష్ట. కోటి సంతకాలు ప్రజల మద్దతుకు నిదర్శనం కాదు %-% వైసిపి భయానికి, పరాభవానికి గుర్తు. నిజంగా ప్రజలు ఉన్నారంటే ఎందుకు ఐదేళ్లు మౌనంగా ఉన్నారు? ఈ కోటి సంతకాలపై వెంటనే సామాజిక తనిఖీలు జరగాలి. ఎవరు సంతకం చేశారు? ఎక్కడ సేకరించారు? ప్రభుత్వ యంత్రాంగాన్ని బెదిరించి, దుర్వినియోగం చేసి సంతకాలు తెచ్చారా లేదా? నిజాలు బయటకు రావాల్సిందే. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన రాజధాని అమరావతిని "ఇది చంద్రబాబు పని" అన్న అహంకారంతో జగన్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నాశనం చేశారు.రాజధానిని రాజకీయ ప్రయోగంగా మార్చి రైతులను రోడ్డుపై నిలబెట్టారు, పెట్టుబడులను తరిమేశారు, రాష్ట్ర ప్రతిష్ఠను మట్టిలో కలిపారు. ఇది పరిపాలనా వైఫల్యం కాదు ఉద్దేశపూర్వక విధ్వంసం.

అదే విధంగా జగన్ హయాంలో మెడికల్ కళాశాలల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనం గాలిలో కలిసిపోయింది. కాలేజీలు అపూర్ణం, ఆసుపత్రులు అర్ధాంతరం, విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు కోల్పోయారు. అనుమానాస్పద టెండర్లు, ఒకే తరహా డిజైన్లు, నిర్మాణం జరగకముందే విడుదలైన నిధులు %-% ఇవన్నీ కలిపి చూస్తే ఇది సాధారణ నిర్లక్ష్యం కాదు, భారీ కుంభకోణం. అందుకే జగన్ హయాంలో మెడికల్ కళాశాలల నిర్మాణంపై స్వతంత్ర, నిష్పక్షపాత దర్యాప్తు తప్పనిసరి. ఈ విధ్వంసానికి పూర్తి విరుద్ధంగా చంద్రబాబు నాయుడు ప్రజల పట్ల బాధ్యతతో, అనుభవంతో ముందుకు వెళు




తున్నారు. ప్రజాధనం వృధా కాకూడదని, అపూర్ణ నిర్మాణాలు రాష్ట్రానికి మరింత భారం కాకూడదని, వైద్య విద్య%-%ప్రజారోగ్యం బలోపేతం కావాలనే ఉద్దేశంతో పి పి పి పద్ధతిలో మెడికల్ కళాశాలల అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నారు. ఇది ప్రైవటైజేషన్ కాదు %-% ప్రజాధనానికి రక్షణ, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా, పేద ప్రజల ఆరోగ్యంపై ఉన్న అంకిత భావానికి సాక్ష్యం.అహంకారంతో నాశనం చేసిన జగన్ పాలనకు, ఆలోచనతో అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు పాలనకు మధ్య తేడా ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలు కోరేది సంతకాల నాటకాలు కాదు, జగన్ అబద్ధాలు కాదు చంద్రబాబు నాయుడు గారి నిజమైన అభివృద్ధి బాధ్యతాయుత పాలన అని కొర్రపాటి సురేష్ తెలిపారు.సమావేశంలో టిడిపి రాష్ట్ర గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# దళితులు, పేదలకు ఎప్పుడు అండగా ఉంటా: కంబాల

*క్రిస్మస్ సందర్భంగా 600 మంది క్రైస్తవ మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ*





**గోకవరం డిశంబర్ 19 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** దళితులు, పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ దళిత యువత క్రిస్మస్ వేడుకలో భాగంగా కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం సంజీవ్ నగర్ కాలనీలో క్రైస్తవ మహిళలకు బుధవారం రాత్రి ఉచితంగా పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తొలిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు కంబాల శ్రీనివాసరావుకి బాణసంచా కాల్పులతో, అడుగడుగునా పూలు జల్లుతూ, మహిళలు హారతులు పట్టి, ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంజీవ్ నగర్ కాలనీలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. తొలిత గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం 600 మంది క్రైస్తవ మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతా, రాజకీయాలకు అతీతంగా దళితులకు, పేదలకు తాను నిరంతరం సేవ చేస్తూ ఉంటానని అన్నారు. ప్రతి ఒక్కరూ గుర్తించుకోవలసిన విషయం మొదట మనమందరం మనుషులమని, తర్వాతే కులమతాలని అన్నారు. ప్రతి ఒక్కరు అన్నతమ్ముళ్ల కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. తాను చేసే సేవా కార్యక్రమాలు ఎక్కువ దళితులు, పేదల కోసమే చేస్తున్నానని, తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే హిందువుల పార్టీ కాదని, భారతీయులందరికీ పార్టీ అని, ఇందులో అన్ని మతాలు, కులాలు ఉన్నాయన్నారు. తనకు అందరు సమానమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, ఆనం చల్లారావు, కర్రి మణికంఠ, తాటికొండ సురేష్, విజ్జు రాజు, మండే గౌతమ్, వేగు చంద్రరావు, మచ్చ మోహన్, అంబటి శ్రీను, నందూరి దుర్గారావు, దార శ్రీను, మందపాటి సతీష్, అభిలాష్, రవి, పిల్లి హర్ష, కేబుల్ రాజు, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ అభయాంజనేయ స్వామి అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

## అన్నసంతర్పణ కార్యక్రమానికి 500 కిలోల బియ్యం విరాళం



**గోకవరం డిశంబర్ 19 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** కోరుకొండ గ్రామం బజారు సెంటర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన, అన్న సంతర్పణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తీన్మార్ డప్పులతో, పూలు జల్లుతూ, స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నసంతర్పణ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 500 కిలోలు బియ్యాన్ని విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకొండ తన సొంత గ్రామం లాంటిదని, ఇక్కడ ప్రజలకు ఏ అవసరం వచ్చిన, సహాయం చేయడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ధర్మ పరిరక్షణకు హిందువులందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు. ఇతర దేశస్తులు మన దేశంలో చొరబడి, అన్నతమ్ముల్లాగా కలిసి ఉంటున్న, మన మధ్య చిచ్చు పెట్టి విడదీయాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అటువంటి చర్యలను గ్రహించి, మనమందరం బలంగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.బి

# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్**వేటపాలెం పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం ఎస్సై పెనుమాల. జనార్ధన్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరికి తీసిపోరు సమాజంలో వారికి సమాన హక్కులు, అవకాశాలు, గౌరవం లభించాలి అంటూ పిలుపునిచ్చారు.నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి ఆధ్వర్యంలో ఎస్సై జనార్ధన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా కేక్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సమస్యలు, వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇరుపని. వెంకటేశ్వర్లు, సాలెహే, రవితేజ, అనిల్ నాయుడు, కృపారావు, మందారపు. బసవమ్మ, కే. అవ్వమ్మ, భాస్కర్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అధినేతను కలిసిన ఎంపీ, సమన్వయ కర్త

**ప్రియతమ నాయకుడుకి ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఇద్దరు మిత్రులు**

**నారాయణవనం చేనేత కార్మికులు స్వయంగా నేచిన వైఎస్సార్ మరియూ జగనన్న చిత్రాలతొ ఉన్న శాలువాతో అధినేతను సత్కరించిన నూకతోటి రాజేష్**



**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ**కోటి సంతకాల విప్లవంపై సాగిన చర్చ. తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి, సత్యవేడు సమన్వయకర్త నూకతోటి పనితీరుపై ప్రశంసలు చల్లిన జగన్ మోహన్ రెడ్డి ప్రజల్లో ఐక్యం కావాలని, ప్రజా సమస్య లపై ఇదే రీతిలో పోరాడాలని హితబు.స్థానిక సమస్యలపై ఆరా... కళత్తూరు వరద పరిస్థితి ని అధినేతకు వివరించిన ఎంపీ, సమన్వయ కర్త. వైస్సార్సీపీ కార్యాలయం కేవీబీపురం

## వినూత్న రీతిలో సీఐ సంగమేశ్వర రావు ఆధ్వర్యంలో హెల్మెట్ పై అవగాహన కల్పించిన ఎస్సై అజయ్ కుమార్



క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ దొరవారిసత్రం తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలంలో ఎస్సై అజయ్ కుమార్ వినూత్న రీతిలో సీఐ సంగమేశ్వర రావు ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించకపోవడంపై జరిగే అనర్ధాలను వాహనదారులకు అర్థమయ్యే విధంగా వీడియోల రూపంలో అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడంపై జరిగే అనర్ధాలను వివరిస్తూ హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని వాహనదారుల్లో చైతన్యం కలిగించారు. హెల్మెట్ ధరించకపోవడంతో జరిగే ప్రమాదం ఒక కుటుంబం వీధిన పడుతుందని, దయచేసి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడపద్దని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా, తాగి వాహనం నడిపిన కచ్చితంగా జరిమానా విధించబడుతుందని, వాహనాలు కూడా సీజ్ చేయడం జరుగుతుందని సీఐ సంగమేశ్వర రావు, ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## వి వి స్కూల్ ఆన్యూయల్ డే లో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 18,2025విద్యా విహార్ పబ్లిక్ స్కూల్ అన్యూయల్ డే కార్యక్రమం మహతి కళా క్షేత్రం లో ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తిరుపతి లో పిల్లలకు విద్యా సేవలు అందిస్తున్న వీవీ స్కూల్స్ అని తెలిపారు. స్కూల్స్ గేమ్స్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. అంతకముందు మహతి కళా క్షేత్రం కు విచ్చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి స్కూల్ యాజమాన్యంఘన స్వాగతం పలికి,దుశ్శలవతో మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు,స్కూల్ యాజమాన్యం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 20 రోజులు పూర్తి చేసుకున్న ప్రజల వద్దకు ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : 20వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా కఅచ్చంపేట మండలం రుద్రవరం గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని రైతులు రెవెన్యూ ఆన్లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని అవేంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైనేజీల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, సీనియర్ నాయకులు చల్లా రమేష్,సీతయ్య,మండల డిటి,ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మాగులూరి రాంబాబుకి సన్మానం కార్యక్రమం.





క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో బుధవారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) లో నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన మాగులూరి రాంబాబుని ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, దుశ్యాలు వాలతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణి మురళీధర్ రాజు, ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాస్ శ్రీరామ్మూర్తి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యునిగా ఎన్నికైన మాగులూరి రాంబాబు మాట్లాడుతూ నా నియమాకాన్ని నిర్ణయించిన ఐజేయు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డికి, ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావుకి,నన్ను ప్రతిపాదించిన ఏపీడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణ మురళికి,పల్నాడు జిల్లా అధ్యక్షులు నంద్యాల జగన్మోహన్ రెడ్డికి, పలనాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డివిఆర్కె భువనకి,పల్లెంశెట్టి నాగరాజుకి, ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తికి జర్నలిస్టు మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ,రాబోవు రోజుల్లో పత్రిక మిత్రులందరి సమస్యలపై కలిసికట్టుగా పోరాడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ మీడియా మిత్రులందరూ పాల్గొని మాగులూరి రాంబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రేమ..శాంతి.. సమాధానం ఇదే క్రిస్మస్ సందేశం






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు. ప్రేమ...శాంతి...సమాధానం ఇదే క్రిస్మస్ సందేశమని నిన్ను నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమిస్తూ ఒకరినొకరూ ప్రేమగా ఉండాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో వారు మాట్లాడారు. మానవుల పాప విమోచన కలిగించి వారు ఒకరి పట్ల మరొకరు ప్రేమ శాంతి సమాధానం కలిగి ఉండేలా ఏసుక్రిస్తూ జన్మించారని చెప్పారు. మానసిక ఆశ్రమ పాఠశాల చిన్నారుల నడుమ సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ లు పల్నాడు ప్రజలకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపినట్లుగా ఆయన తెలిపారు. ఈనేపథ్యంలో పాఠశాల నిర్వహకుడు కొరబండి కిషోర్ కు 25 కిలోల బియ్యం బస్తాను ఆయన అందజేశారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రతిరోజు క్రైస్తవ సోదరులు తెల్లవారు జామున ఆరాధన జరుపుకుంటూ దేవుని ఆరాధిస్తున్నారని సీయోను లూథరన్ చర్చి పాస్టర్ గంగోలు దయానందం పేర్కొన్నారు. ఈ కాలాన్ని క్రిస్మస్ కాలమని అంటారని ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక ఆరాధనలతో ప్రతిరోజు పండుగ వాతావరణం ఉంటుందన్నారు. అనంతరం క్రిస్మస్ కేకులు కోసి పలువురికి పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో చిన్నారులకు మిఠాయిలు, అల్పాహారం పంపిణీ చేసి అన్న సంతర్పణ నిర్వహించారు కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, సీనియర్ నాయకులు యెల్లినేడి రామారావు, జూపల్లి పాల్, కొరబండి రాబర్ట్, షేక్ సుభాని షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్



(క్రైమ్ కౌంటర్ న్యూస్) రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ. 120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

# సీఐ వెంకటరమణ ( అలియాస్ గబ్బర్ సింగ్) ఇచ్చిన కోచింగ్ 12 మంది కానిస్టేబుల్స్ ఎంపికయ్యారు

## మరో ముగ్గురు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు



తురక కాంతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటరమణ (అలియాస్ గబ్బర్) 100 మంది పైగా నిరుపేదలైన విద్యార్థి విద్యార్థులకు నెల్లూరు లో ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగింది ఆ కోచింగ్ తీసుకున్న వారిలోహాహా12 మంది కానిస్టేబుల్ గా ఎంపిక అయ్యారు వీరిలో 5 మంది మహిళాలు ఉన్నారు

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మీటింగ్ లోహా సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు అంతేకాకుండాహాసి ఆర్ పి ఎఫ్,సిఐఎస్ఎఫ్, రైల్వే డిపార్ట్మెంట్లోహాగ్రూప్.డి ఎంపిక అవ్వడం జరిగింది వీళ్ళందరూ కలిసి గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ లో ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ ( అలియాస్ గబ్బర్ సింగ్) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సన్మాన గ్రహీత సీఐ వెంకటరమణ మాట్లాడుతూ కటిక పేదరికం అనుభవించి పేదరికంలో కూడా ఎస్సై ఉద్యోకలిసి సాధించిహానా మాదిరిగా పేదరికంలో ఉన్న పేద విద్యార్థులకు నా వంతు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి కొంతమందికి ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేశాను ఇందులో భాగంగాహాఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ శ్రీ ఒంకి పెంచలయ్యహా తనవంతు సహకారంగా నెల్లూరులో ఉన్న తన ఇంజనీరింగ్ కాలేజీని ఉచితంగా నా మీద నమ్మకంతోహానాకు అప్ప చెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా నాపై అధికారులు నాతోటి సహజరులు మిత్రులు శ్రేయోభిలాషులు అన్ని శాఖ అధికారులుహాతమ వంతు సహకారాలు అందించారు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రేటర్‌తో గేమ్స్

**ఏడాదిగా అద్దె చెల్లించని 'స్పోర్ట్స్ ఎరీనా' కాంట్రాక్టర్**

**బకాయి రూ.1.2 కోట్లు**

**నోటీసులు ఇచ్చినా పట్టించుకోని నిర్వాహకులు**

**స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.25 కోట్లతో నిర్మించిన జీవీఎంసీ**

**మూడు నెలలకు రూ.28 లక్షల చొప్పున అద్దె చెల్లించేలా ప్రైవేటు సంస్థకు అప్పగింత**

**నిర్వాహకులకు లబ్ధి కలిగించేలా అప్పట్లో అధికారుల నిర్ణయం**

**తక్షణం స్వాధీనం చేసుకోవాలని కార్పొరేటర్లు డిమాండ్**



**డిసెంబర్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా జీవీఎంసీ నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనా కాంప్లెక్స్‌ను అద్దెకు తీసుకున్న సంస్థ డబ్బులు సక్రమంగా చెల్లించడం లేదు. అధికారులు నోటీసులు జారీచేసినా నిర్వాహకుడు పట్టించుకోవడం లేదు. దీంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకుని జీవీఎంసీయే నిర్వహించాలని కొందరు కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు.

నగరంలోని పిల్లలకు ప్రపంచస్థాయి సదుపాయాలతో క్రీడల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయాలనే లక్ష్యంతో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా మైదానానికి ఆనుకుని ఉన్న వీఎంఆర్‌డీఏకు చెందిన స్థలంలో 2018లో రూ.25 కోట్ల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మాణం ప్రారంభించారు. భవనం సెల్లార్‌లో పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆరు బ్యాడ్మింటన్ కోర్టులు, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులతోపాటు క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. మొదటి అంతస్థులో రెండు స్విమ్మింగ్‌పూల్స్, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటుచేశారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం లోపల క్రీడాకారులు సమావేశం కావడానికి, దుస్తులు మార్చుకోవడానికి మహిళలు, పురుషులకు వేర్వేరుగా గదులను నిర్మించారు. భవన నిర్మాణం పూర్తయ్యేసరికి వైసీపీ ప్రభుత్వం ఏర్పడడంతో స్పోర్ట్స్ ఎరీనాను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించేసి, అప్పట్లో జీవీఎంసీలో పనిచేసిన ఒక అధికారికి అస్మదీయుడైన వ్యక్తికి అద్దెకు కేటాయించేలా చక్రంతిప్పారు. రూ.25 కోట్లు వెచ్చించి నిర్మించిన అత్యాధునిక సదుపాయాలు కలిగిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఎస్3 అనే సంస్థకు మూడు నెలలకు రూ.28 లక్షలు చొప్పున అద్దెకు కేటాయించేసింది. అద్దెకు తీసుకున్న సంస్థ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రత్యేకతలను ప్రచారం చేసుకుని, క్రీడల్లో శిక్షణ పొందేవారి నుంచి నగరంలో ఎక్కడా లేనంత ఫీజులు వసూలుచేయడం ప్రారంభించింది. అక్కడ శిక్షణ పొందేవారు క్రీడాంశాలను బట్టి నెలకు రూ.2,500 నుంచి రూ.ఎనిమిది వేల వరకు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ఆ స్థాయిలో ఫీజులు నిర్ణయించడంతో నగరంలోని సామాన్య, మధ్య తరగతికి చెందిన కుటుంబాల పిల్లలు అటువైపు చూసేందుకు కూడా సాహసించలేని పరిస్థితి ఏర్పడింది.

రూ.1.2 కోట్లు అద్దె బకాయి

మూడు నెలలకు రూ.28 లక్షలు అద్దె చెల్లించాల్సిన నిర్వాహకులు ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శిక్షణ పొందుతున్న వారి నుంచి ముక్కుపిండి భారీగా ఫీజులు వసూలుచేస్తున్న సంస్థ...జీవీఎంసీకి అద్దె చెల్లించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకూ జీవీఎంసీకి రూ.1.2 కోట్లకుపైగా అద్దె బకాయి ఉన్నా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం అధికారుల వద్ద ప్రస్తావిస్తే తాము నోటీసులు ఇస్తున్నాసరే నిర్వాహకుల నుంచి స్పందన ఉండడం లేదని, గట్టిగా మాట్లాడితే ఉన్నతాధికారులు, ప్రభుత్వంలోని పెద్దలతో తమకు ఫోన్ చేయించి పరోక్షంగా బెదిరిస్తున్నారని చెబుతున్నారు. స్పోర్ట్స్ ఎరీనా నుంచి రూ.1.2 కోట్లకుపైగా బకాయి ఉండడంతో కొందరు కార్పొరేటర్లు ఇటీవల జీవీఎంసీ కమిషనర్‌ను కలిసి దీనిపై చర్చించినట్టు తెలిసింది. తక్షణం స్పోర్ట్స్ ఎరీనా కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకుని, జీవీఎంసీయే నిర్వహించాలని కోరినట్టు సమాచారం. ప్రైవేటు సంస్థ భారీగా ఫీజులు వసూలు చేయడంపై కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేయగా, తానే స్వయంగా నిర్వాహకులను పిలిచి మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చినట్టు తెలిసింది.

# భూ కబ్జాదారులపై ఉక్కుపాదం

**అమరావతి సదస్సులో విశాఖ కలెక్టర్‌కు సీఎం ఆదేశాలు**

**భూ తగాదాల్లో నేతల ప్రమేయం ఉండకూడదు**

**ఆటోమ్యుటేషన్ల రిజెక్షన్ తగ్గాలి**

**ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి**

**(క్రైమ్ కౌంటర్ న్యూస్)** విశాఖపట్నం, డిసెంబరు 18విశాఖపట్నం జిల్లాలో భూ కబ్జాలు అధికంగా ఉన్నాయని, వాటిని నిరోధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. విజయవాడలో రెండో రోజు గురువారం కలెక్టర్ల సమావేశంలో జిల్లాల వారీగా వివిధ శాఖల పనితీరును విశ్లేషించి, సూచనలు చేశారు. భూ సంబంధిత అంశాలు చర్చకు వచ్చినప్పుడు విశాఖలో భూములు పెద్ద సంఖ్యలో కబ్జాకు గురవుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. విశాఖ జిల్లాలోని భూ తగాదాల్లో రాజకీయ నాయకులు తలదూరుస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రస్తావించగా, నాయకుల ప్రమేయం ఉండకూడదని, న్యాయబద్ధంగా వివాదాలు పరిష్కరించాలని కలెక్టర్‌కు సీఎం సూచించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత ఆ వివరాలు రెవెన్యూ శాఖకు మ్యుటేషన్ కోసం వెళుతున్నాయని, కొన్ని జిల్లాల్లో వాటిని రికార్టు చేయకుండా రిజెక్ట్ చేస్తున్నారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలా పెద్ద సంఖ్యలో రిజెక్ట్ అవుతున్న జిల్లాల్లో విశాఖపట్నం మూడో స్థానంలో ఉందని, వెంటనే సంబంధిత అధికారులకు చెప్పి సక్రమంగా మ్యుటేషన్ జరిగేలా చూడాలని ఆదేశించారు. విశాఖపట్నం జిల్లాలో మ్యుటేషన్ ఫైళ్ల రిజెక్షన్ 33.67 శాతంగా ఉందన్నారు. అంటే మూడొంతుల ఫైళ్లు వెనక్కి వస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూముల జాబితా- 22 ఏనిర్వహణలో జిల్లా రిజిస్ట్రార్‌తో సమన్వయం చేసుకోవాలని సీఎం సూచించారు. గత ప్రభుత్వంలో భూ వివాదాలు సృష్టించడానికి, ఆయా భూములు దక్కించుకోవాలని అప్పటి నాయకుల ఒత్తిడితో అధికారులు కొన్నింటిని 22-ఏలో చేర్చారని, వాటిని ఆ జాబితా నుంచి తప్పించాలని బాధితులు కలెక్టర్ల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని సీఎం వివరించారు. వీటిని సమగ్రంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకొని పరిష్కారానికి ప్రయత్నించాలని సీఎం సూచించారు. ఫైళ్లు తమ దగ్గర క్లియర్ అయ్యాయని చెప్పడానికి ఉన్నతాధికారులు వాటిని కింది స్థాయి అధికారులకు పంపేసి చేతులు దులుపుకుంటున్నారని, ఇకపై వాటిని కూడా ట్రాక్ చేస్తామని సీఎం హెచ్చరించారు. క్లియరెన్స్ అంటే కిందికి పంపడం కాదని, పరిష్కారం చూపించాలని స్పష్టంచేశారు. ప్రజల సంతృప్తే కొలమానంగా పనిచేయాలన్నారు.


విశాఖపట్నం జిల్లాలో ఆస్తిపన్ను రూ.660.54 కోట్లకుగాను ఇప్పటివరకూ రూ.288.1 కోట్లు మాత్రమే వసూలైందని, ఇది సగం కంటే తక్కువ 43.62 శాతంగా ఉందని, వసూళ్లు పెంచాలని సూచించారు.

పంచాయతీ పన్నుల వసూళ్లలో విశాఖకు రెండోస్థానం

స్వామిత్ర సర్వేలో ఎనిమిదో స్థానం

కలెక్టర్ల సదస్సులో ప్రభుత్వం నివేదిక

పంచాయతీల పరిధిలో పన్ను వసూళ్లలో విశాఖపట్నం జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. బకాయిలు రూ.1.93 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) డిమాండ్ రూ.ఏడు కోట్లు...మొత్తం 8.93 కోట్లకుగాను ఈనెల 14వ తేదీ వరకూ 2.38 కోట్లు (27 శాతం) వసూలయ్యాయి. అమరావతిలో




సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు గురువారం పలు శాఖలకు సంబంధించి నివేదిక విడుదల చేశారు. విశాఖ జిల్లాలో 79 గ్రామ పంచాయతీలు ఉండగా..బకాయిలు రూ.36 లక్షలు, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.2.02 కోట్లు వసూలు చేశారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పన్నులు, పన్నేతర వసూళ్లు వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

అదేవిధంగా గ్రామ కంఠాల్లో ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక అవసరాల కోసం వినియోగిస్తున్న ఆస్తుల వివరాలు నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 'స్వామిత్ర' సర్వేలో విశాఖ జిల్లా ఎనిమిదో స్థానంలో నిలిచింది. రెండో విడత మొత్తం 44 గ్రామాల్లో సర్వే పూర్తిచేయాల్సి ఉండగా, ఇప్పటివరకూ 31 గ్రామాల (70.5 శాతం)లో పూర్తిచేశారు. ఈ పథకంలో ప్రతి వ్యక్తి నివసించే ఇంటికి హద్దులు గుర్తించి, అతడి పేరిట డాక్యుమెంట్ ఇస్తారు. సబ్ రిజిస్ట్రార్ రికార్డులలో ప్రతి కుటుంబం వివరాలు నమోదుచేస్తారు. దీనివల్ల నివసించే ఇళ్లపై పూర్తి హక్కులు దఖలు పడతాయి. - గనుల ఆదాయంలో రాష్ట్రంలో విశాఖ జిల్లా వాటా 0.9 శాతమే. దీనికి సంబంధించి రూ.154 కోట్లు లక్ష్యంగా విధించారు. మేజర్ మినరల్స్ కోసం 18 దరఖాస్తులు రాగా ఐదింటిని ఆమోదించగా, 13 దరఖాస్తులను పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర పన్నుల శాఖ పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జీఎస్టీ కింద రూ.3435.24 కోట్లు, ఇతర పన్నులతో కలిసి 13,030.44 కోట్లు వసూలు చేశారు. గత నెలలో జీఎస్టీ కింద రూ.458 కోట్లు, ఇతర పన్నులతో కలిపి రూ.1,633.26 కోట్లు వసూలుచేశారు. సూపర్ జీఎస్టీ పేరిట ప్రచార కార్యక్రమాల నిర్వహణలో విశాఖ జిల్లా 14వ స్థానంలో నిలిచింది.

రోడ్డు ప్రమాదాలు విశాలోనే అధికం!

నియంత్రణకు చర్యలు తీసుకోవలసిందిగా సీఎం ఆదేశం

రోడ్డు ప్రమాదాల్లో విశాఖ జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకూ రాష్ట్రంలో 15,583 ప్రమాదాలు జరిగాయి. 600కు పైగా ప్రమాదాలు జరిగిన ఐదు జిల్లాల్లో విశాఖ ప్రథమ స్థానంలో నిలిచింది. రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కలిసి పనిచేయాలని సీఎం సూచించారు. రోడ్డు ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించడానికి వచ్చే నెల ఒకటి నుంచి 31 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మీరు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని షర్మిలపై మాధవ్ విమర్శ

**(క్రైమ్ కౌంటర్ న్యూస్)** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్ముడి పేరు అడ్డుపెట్టుకుని దశాబ్దాలుగా దేశాన్ని దోచుకున్న కాంగ్రెస్ నేతలు నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై షర్మిల చేస్తున్న విమర్శలను ఆయన గట్టిగా తిప్పికొట్టారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నకిలీ ఖాతాలు సృష్టించి గాంధీజీ ఆశయాలను మీరు ఆనాడే చంపేశారు. దేశంలోని పథకాలకు సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల పేర్లు పెట్టకుండా, కేవలం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల పేర్లు పెట్టి ఒకే కుటుంబానికి దేశాన్ని ధారాదత్తం చేశారు అని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ గాంధీజీ ఆకాంక్షించిన 'గ్రామ స్వరాజ్యాన్ని' ఆచరణలో చూపిస్తూ కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టారని మాధవ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచి పేదలకు అదనపు ఉపాధి కల్పిస్తున్నారు. వారంలోగా జీతాలు అందేలా చట్టబద్ధత కల్పిస్తున్నారు. రైతులకు, కూలీలకు ప్రయోజనం చేకూర్చేందుకు 'హార్వెస్ట్ పాజ్' వంటి విధానాలు తీసుకొచ్చారు. అవినీతిని రూపుమాపి, అభివృద్ధికి బాటలు వేస్తున్న ఈ పథకాన్ని స్వాగతించాల్సింది పోయి, అనవసర రాద్ధాంతం చేస్తూ ఈ ఏడుపు ఎందుకు అని మాధవ్ మండిపడ్డారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com